# ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థిని ఎం.సంధ్యకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ వారి ప్రతిష్టాత్మకమైన స్కాలర్‌షిప్

**తేది:30.06.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.సంధ్యకు ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూవిట్ ఫర్ ఇన్స్‌ఫయిర్ రీసెర్చ్ కింద భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ వారు ఇచ్చే ప్రతిష్టాత్మక స్కాలర్‌ఫిస్ సాధించింది. ఈ స్కీము ద్వారా ఎం.సంధ్యకు నెలకు రూ.5000/-లు చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా విశ్వవిద్యాలయం వెలుపల ప్రాజెక్టు చేయడానికి సంవత్సరానికి రూ.20,000/-లు చొప్పున 5 సంవత్సరంఆలు అదనంగా ఇస్తారు.

భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ వారు ఇచ్చే ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌ను పొందిన విద్యార్థిని సంధ్యను ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచులయ్య, బయోటెక్నాలజీ శాఖాధిపతి డా. వల్లూరి లోకనాథంలు అభినందించారు. విద్యార్థిని సంధ్య ప్రతిష్టాత్మకమైన స్కాలర్‌షిప్‌ను పొందినందుకు ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని ఎం.సంధ్య చిత్తూరులోని రుక్మిణి కృష్ణ స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 2016వ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించడం గమనార్హం.



DRAVIDIAN UNIVERSITY
SRINIVASAVANAM, KUPPAM-517 426

## PRESS NOTE

The University administration congratulates Ms. M. Sandhya a student of 2nd B.Sc (BZC) on getting prestigious scholarship under **Innovation in Science Pursuit for Inspire Research (INSPIRE)** sanctioned by Ministry of Science and Technology, Govt. of India. Under this scheme the student gets a scholarship of Rs.5,000/- per month and Rs.20,000/- per year for carrying out Research in the University. The tenure of this scholarship is five years.

Ms. M. Sandhya is a topper in intermediated course and studied at Rukmini Krishnaswamy Junior College, Chittoor. She is also got 8th rank at the State level in intermediate examinations held in March,2016. The University feels proud to have such a promising student on its rolls.

20.6.17

**REGISTRAR**